విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 2, డిసెంబర్ 2023

సీపీఐ శాఖలను బలోపేతం చేయండి..

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : అనంతపురంలోని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం శింగనమల సీపీఐ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతితులుగా సీపీఐ జిల్లా సహయకార్యదర్శి పి.నారాయణస్వామి హాజరై మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా సీపీఐని అందరూ కలిసికట్టుగా బలోపేతం చేయా లని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన సీపీఐ జెండాను ఎగురవేసి నియోజకవర్గవ్యాప్తంగా సీపీఐ

గ్రామ శాఖలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఉన్న రైతు,కార్మిక కర్షక హక్కుల కోసం పోరాటం కొనసాగించాలన్నారు. జిల్లావ్యాప్తంగా రైతుల కోసం కరువు సహాయక చర్యలు చర్యల కోసం ఉద్యమించాలని కోరారు. నిత్యం ప్రజా ఉద్యమాలలో పార్టీ అగ్రభాగంలో ముందుంటుదని పాలక పక్షాలు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సింగనమల సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణ స్వామి, ఏపిరైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్,సిపిఐ మండల కార్యదర్శులు పెద్దయ్య, మర్రిస్వామి, గంగాధర, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మధు యాదవ్, రాము, వ్య.కాసం అధ్యక్ష కార్యదర్శులు పెద్ది రాజు, శ్రీనివాసులు, చేనేత మండల కార్యదర్శి నేషేమధు, వ్య.కా.సం మండల కార్యదర్శులు, మునిస్వామి, తిరుపతయ్య, సిపిఐ నాయకులు, తిరుపతయ్య,సుధాకర్, రామాంజనేయులు, రమేష్, రామసుబ్బారెడ్డి, బయన్న, చంద్రశేఖర్, పెద్దన్న, శీనా, నాగేంద్ర పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ దేశానికే ఆదర్శం

ఉరవకొండ ఉప సర్పంచ్ వన్నప్ప

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని దేశ చరిత్రలో తొలిసారిగా ఇంట వద్దకే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టడం హర్షనీయమని ఉరవకొండ ఉపసర్పంచ్ జీ.వనప్ప అన్నారు. కులమతాలకు రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ కూడా పింఛన్లను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని తలారి వీధిలో వృద్ధులు, వికలాంగులు వితంతువులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్ లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఎల్లమ్మ గుడి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వాలంటీర్లు వన్నూరు స్వామి, నవీన్ ఆనంద్, రంగా, సంధ్య, లోకేశ్వరి, భారతి, సతీష్ నాగలక్ష్మి, వైసిపి నాయకులు శీనా, అనిల్, తలారి సూరి పాల్గొన్నారు.

ఉరవకొండ సిఐకి సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ అర్బన్ నూతన సీఐ తిమ్మయ్యను సిపిఐ ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి మల్లికార్జున, ఆ పార్టీ నాయకులు సుల్తాన్, హనుమంతుతో పాటు తోపుడు బండ్ల యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు చక్రధర్, గంగాధర్ చెన్నరాయుడు శుక్రవారం పోలీస్ స్టేషన్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తోపుడుబండ్ల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఐకు వివరించారు. సీఐ కూడా వారి సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించకుండా వ్యాపారాలు చేసుకోవాలని సీఐ సూచించారు.

సంక్షేమ పథకాల అమలతో అన్నివర్గాల అభివృద్ధి

-: ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని పుల్లలరేవు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం జగనన్న ప్రజా సంక్షేమ సదస్సు కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జెడ్పీటీసీ పసుపుల హేమావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాలుగున్నరేండ్లలో సీఎం జగన్ అనేక వినూత్న సంస్కరణలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో నాలుగేళ్ళపాటు అన్ని చెరువులకు నీళ్లిచ్చి రైతుల పొలాలను సస్యశ్యామలం చేశామన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఫ్యాక్షన్ వల్ల ఎన్నో కుటుంబాలను పరిటాల సునీత పొట్టన పెట్టుకున్నారన్నారు. ఫ్యాక్షన్ కు చరమగీతం పాడేలా సీఎం జగన్ చేపట్టి నిర్మూలించారన్నారు. పుల్లలరేవు గ్రామంలో తాగునీరు, మురుగుకాలువలు, సీసీ రోడ్లు వేయిస్తామన్నారు. డ్వాక్రా మహిళలకు కమ్యూనిటీ భవనం నిర్మిస్తామన్నారు. అనంతరం టిడిపి నుంచి వైసీపీలోకి 15 కుటుంబాలు చేరగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. కార్యక్రమం లో కన్వీనర్ జూటూరు శేఖర్, ఎన్నికల ఇంచార్జి

చిట్రెడ్డి సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ, మరూరు ఆది, ఎంపీటీసీ రాముడు నాయకులు ఆదినారాయణరెడ్డి, బాలరాజు, రామలింగమయ్య, కృష్ణారెడ్డి, అంజి, నారపరెడ్డి, ఓబిలేసు, మన్నల రవికుమార్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు ప్రదానం..

విశాలాంధ్ర-శింగనమల: ఫారిన్ లాంగ్వేజ్‌ని విద్యార్థులకు సులభతరం చేయాలనే ఉద్దేశంతో ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించిన పారెన్ లాంగ్వేజ్ కోర్సుల యందు స్పానిస్ విద్యలో మొదటి బ్యాచ్ నందు ప్రావీణ్యతను సంపాదించిన విద్యార్థులందరికి ట్రస్ట్ ఛైర్మన్ దంపెట్ల శివ, ట్రస్టీ-లావణ్య మాదురి ఆధ్వర్యంలో వారి చేతులమీదగా సర్టిఫికెట్లను అందజేశారు. సర్టిఫికెట్లు పొందిన వారందరూ ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ దంపెట్ల శివ, ట్రస్టీ లావణ్య మాదిరిలకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో స్పానిస్ లాంగ్వేజ్ ప్యాకల్టీ అభిషేక్ మరియు ట్రస్ట్ కో ఆర్డినేటర్ రామంజి పాల్గొన్నారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా నేడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సుమారు 2500 మందితో భారీ అవగాహన ర్యాలీ జరిగింది ఈ ర్యాలీని ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో నగర మేయర్ శ్రీ మహమ్మద్ సలీం, జిల్లా జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ సంయుక్తంగా పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆర్ట్స్ కాలేజ్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్, సుభాష్ రోడ్డు మీదుగా సాగి సప్తగిరి సర్కిల్‌కు చేరుకుంది. సప్తగిరి సర్కిల్లో మానవహారంగా ఏర్పడి హెచ్ఐవి నియంత్రణకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీ అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో హెచ్ఐవి నివారణలో కృషి చేస్తున్న ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి ప్రోగ్రాం ఆఫీసర్లకు, వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలు, ముగ్గుల పోటీల్లో విజేతలకు, నర్సింగ్, డిగ్రీ, ఫార్మసీ, ఫిజియోథెరపీ కళాశాలలకు మెమొంటోలు మరియు ప్రశంస పత్రాలతో సత్కరించారు. సమావేశంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారిని డాక్టర్ అనుపమ జేమ్స్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జి.వి.రమణ, జిల్లా సూపర్వైజర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, సిరప్ప ఆర్టిటి డైరెక్టర్, డెమో ఉమాపతి, గంగాధర్ డిప్యూటీ హెచ్ఈఓ వీరాంజనేయులు అనంత నెట్వర్క్ పాజిటివ్ ప్రెసిడెంట్, రిడ్స్ కిష్టప్ప,భరత్ ఎన్వైకె కోఆర్డినేటర్, డాక్టర్ గిరిధర్ ఆర్ఆర్‌సి కోఆర్డినేటర్, డాక్టర్ విష్ణు ప్రియ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ రంగనాథ్ ఎన్‌సీసీ ఆఫీసర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది మురళి, నారాయణస్వామి, రమేష్ లింక్ వర్కర్స్ ప్రోగ్రాం, సాతి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: లింగాధహాల్ గ్రామంలో వైద్యాధికారులు కుమార్ రాజ, గీత భార్గవి ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. మొట్టమదటిసారిగా 1981లో అమెరికా లో ఎయిడ్స్‌ను గుర్తించారని ,భారతదేశంలో 1986లో చెన్నై, ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ లో గుర్తించారని,1988 నుండి డిసెంబర్ 1న అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.ఈ వ్యాధి హెచ్ఐవి వైరస్ ద్వారా సురక్షితం కానీ లైంగిక సంపర్కం ద్వారా, రక్త మార్పిడి, అవయవ మార్పిడి ద్వార, శుభ్రం చేయని సూదులు సిరంజుల వల్ల శరీర ద్రవాల ద్వార ఇతరులకు వ్యాపిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు లత, శ్రీనివాసులు, ఆరోగ్య కార్యకర్తలు వెంకట రమణ, ఎర్రమ్మ ఆశలు పాల్గొననారు.

మానవాళికి పెనుప్రమాదం

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: మానవాళికి పెనుప్రమాదంగా మారిన.. ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదామని ఓటిపిఆర్ఐ కళాశాల డైరెక్టర్ ఆచార్య బి.దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో ఎయిడ్స్ దినోత్సవంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ.. ఆరోగ్య పరిరక్షణ ప్రతిఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. ఎయిడ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గోపీనాథ్, అసిస్టెంట్ రిజిస్టర్ ప్రభాకర్, బోధన, బోధనేతర సిబ్బంది, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై పోరుబాట..

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవనములో నిర్వహించారు. ఈ సమావేశానికి వేణుగోపాల్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు హామీలు నెరవేర్చని వైసీపీ ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు.పర్మినెంట్ చేస్తామని చెప్పి మోసం చేసారన్నారు. ఆరు రోజుల పాటు సమ్మె చేస్తే ఇంతవరకూ ఒప్పుకున్న దానిపై మినిట్స్ ఇవ్వలేదన్నారు.2014 కంటే ముందు ఉద్యోగాల్లో చేరిన కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయకుండా మోసం చేశారన్నారు.పర్మినెంట్ కార్మికులకు జీపీఎఫ్ ఖాతాలు తెరవలేదు.వారంలో రద్దు చేస్తామన్న సీపీఎస్ ఇంతవరకూ రద్దుచేయలేదన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో 26 వేలు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు కాలనీలు ఏర్పాటుచేయాలి.మున్సిపల్ స్కూల్ స్వీపర్స్ వాచ్మెన్లకు 4 వేలరూపాయలు మాత్రమే ఇస్తున్నారు. కానీ ఫుల్ టైమ్ పని చేయించుకుంటున్నారని, కనీస వేతనం 15 వేలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్,ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,జిల్లా నాయకులు ఈశ్వరయ్య, మున్సిపల్ జిల్లా నాయకులు నాగరాజు, కొండయ్య, నాగేంద్రబాబు, దేవి, తిరుమలయ్య, రామాంజినేయులు, ప్రసాద్, ఎర్రప్ప, వాసు తదితరులు పాల్గొన్నారు.

సంక్షోభంలో ఉన్న చేనేతను ఆదుకున్న సీఎం జగన్

▸ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: సంక్షోభంలో ఉన్న చేనేత పరిశ్రమను, నేతన్నలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదుకున్నారని నేతన్నలంతా ఆయనకు అండగా నిలవాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. స్థానిక తొగటవీర క్షత్రియ కల్యాణ మండపంలో శుక్రవారం జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం క్రింద మంజూరైన శ్రీ పెన్న అహోబిలేశ్వర చేనేత క్లస్టర్ అభివృద్ధిపై అహగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా చేనేత ఏడీఏ శ్రీరంగం అప్పాజీ హాజరయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే ఉరవకొండలో ఒక క్లస్టర్ ఉన్నపటికీ మరింత మంది కార్మికులకు లబ్ది కలగాలని ప్రభుత్వంతో మాట్లాడి మరో క్లస్టర్‌ను మంజూరు చేయించినట్లు తెలిపారు. మొత్తం 320 మంది సభ్యులుగా వుండే ఈ క్లస్టర్‌కు కోటి 60 లక్షలు మంజూరు కాగా మొదటి విడతగా 59 లక్షలు విడుదల అయ్యాయని తెలిపారు. క్లస్టర్ సహకారం తో సభ్యులు అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం ప్రారంభించి 80 వేల కుటుంబాల్లో చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. 50 ఏళ్లకే పింఛను అందించడం ద్వారా వారికి అండగా నిలిచారని చెప్పారు. చేనేతల ఉత్పత్తులను అమ్ముకునేందుకు ఇబ్బందులు పడుతున్న సమయంలో అమెజాన్, ఫ్లిప్కార్ట్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించారని తెలిపారు. అనంతరం క్లస్టర్‌కు 20 సెంట్లు స్థలం కేటాయించిన సర్పంచ్ లలితకు, ఈఓ గౌస్ సాహెబ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపిపి శ్రీనాథ్ రెడ్డి, జడ్పిటీసీ పార్వతమ్మ పాల్గొన్నారు.

దొంగ ఓట్లను కాపాడుకోవడానికి కుట్రలు : నియోజకవర్గంలో దాదాపు 30 వేల దొంగ ఓట్లు ఉన్నాయని వాటిని కాపాడుకోవడానికి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కుట్రలు చేస్తున్నారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దొంగ ఓట్లు కాపాడుకోవడం కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారని దీనిపై కేశవ్‌పై కేసు నమోదు చేయాలన్నారు. కలెక్టర్‌ను బెదిరించేలా అధికారుల స్థైర్యాన్ని దెబ్బతీసేలా కేశవ్ ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో 30 వేల దొంగ ఓట్లు నమోదు చేయించారని వాటిని తొలగిస్తే తప్పా అని ప్రశ్నించారు.

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం

- జిల్లా పరిశ్రమల అధికారి జి.నాగరాజరావు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : జిల్లాలో ఉన్న పరిశ్రమ, సర్వీసింగ్ వ్యాపార యూనిట్ల ఇబ్బందులను తెలుసుకొని వాటిని నివారించడానికి, నిరుద్యోగ యువతకు మరింత ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఎంఎస్ఎంఈ సర్వే ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా పరిశ్రమల అధికారి జి.నాగరాజరావు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయ సమావేశపు హాలులో సూక్ష్మ, మధ్యతరహా పారిశ్రామికవేత్తల (ఎంఎస్ఎంఈ) ట్రాకింగ్ సర్వేపై అనంతపురం డివిజన్ లోని వార్డ్ సెక్రటరీలు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల అధికారి జి.నాగరాజరావు మాట్లాడుతూ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. అదే సమయంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను మరింత మెరుగుపరిచేందుకు, ఆయా రంగాలలో నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందిస్తామన్నారు. ఇందుకోసం గ్రామ/వార్డ్ సచివాలయాలు పరిధిలోని సిబ్బంది తమ సచివాలయ పరిధిలో ఉన్న పరిశ్రమల వివరాలు, అవి ఉత్పత్తి చేసే ఉత్పత్తులు, ఆయా పరిశ్రమలలో పనిచేస్తున్న సిబ్బంది, ఇంకా ఎంతమందికి ఉద్యోగ కల్పించే అవకాశం ఉన్నది, ఏ రంగంలో శిక్షణ పొందిన ఉద్యోగులు అవసరం, తదితర వివరాలతో సర్వే జరుగుతుందన్నారు. ఈ సర్వే డిసెంబర్, రెండవ వారంలో జరుగుతుందని, సర్వే చేసి వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తామన్నారు. ప్రభుత్వం రూపొందించిన విధానంలో సక్రమంగా సర్వే పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. జిల్లా పరిశ్రమల అధికారి కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి 11:00 గంటల వరకు, మధ్యాహ్నము 12:00 గంటల నుండి 2:00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 3:00 గంటల నుండి 5:00 గంటల వరకు సర్వే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 2వ తేదీన రాయదుర్గంలోని డ్వామా మీటింగ్ హాల్లో ఉదయము 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు, ఎంపీడీఓ ఆఫీస్, కళ్యాణదుర్గం నందు మధ్యాహ్నము 2:00 గంటల నుండి 4:00 గంటల వరకు ఎంఎస్ఎంఈ ట్రాకింగ్ సర్వే పై శిక్షణ నిర్వహించడం జరుగుతుంది. 02-12-2023 వ తేదీన గుంతకల్లు మునిసిపల్ ఆఫీస్ లో ఉదయము 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు, ఉరవకొండ ఎంపీడీఓ ఆఫీస్ లో మధ్యాహ్నము 2:00 గంటల నుండి 4:00 గంటల వరకు, 05-12-2023 వ తేదీన తాడిపత్రి ఎంపీడీఓ ఆఫీస్ లో ఉదయం 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు, గుత్తి ఎంపీడీఓ ఆఫీస్‌లో మధ్యాహ్నం 2:00 గంటల నుండి 4:00 గంటల వరకు ఆయా మునిషలిటీలోని, మండలాల్లోని వార్డ్ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఎంఎస్ఎంఈ ట్రాకింగ్ సర్వేపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.రాజశేఖరరెడ్డి, అసిస్టెంట్ కంట్రోలర్ సుధాకర్ పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని హంపాపురం గ్రామంలో సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను జెడ్పీటీసీ పసుపుల హేమావతి, ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, సర్పంచ్ గొరవ లక్ష్మీదేవి, వైఎస్సార్ హార్టికల్చర్ బోర్డు మెంబరు కేశవరెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. సచివాలయాల్లో పౌర సంబంధ సేవలు, ఆర్బీకేల్లో ఎరువులు, పురుగుమందులు, ఇతర పరికరాలతో పాటు పంటల వివరాలు తెలుసుకునేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడా నికి వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ కులమతాలు, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్, తహశీల్దార్ మునివేలు, వైస్ ఎంపీపీ, కన్వీనర్ జూటూరు శేఖర్, ఎన్నికల ఇంచార్జి చిట్రెడ్డి సత్తిరెడ్డి, మరూరు ఆది, వెంకటనారాయణ, రాజారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సింగారప్ప, డీలర్ కేశవరెడ్డి, సంజీవరాయుడు, రాజారెడ్డి పాల్గొన్నారు.

3న బలిజల కార్తీక వనభోజనాలు

విశాలాంధ్ర-శింగనమల: ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ఉన్న బలిజలంతా డిసెంబర్ మూడవ తేదీ ఆదివారం అనంతపురం సమీపంలోని తడకలేరులో అశ్వర్థ నారాయణ స్వామి సన్నిధి యందు జరుగు బలిజల కార్తీక వనభోజనాలను జయప్రదం చేయాలని, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, రాయలసీమ బలిజ సంఘం యూత్ ప్రెసిడెంట్ మున్నా నగర్ రమేష్‌లు శింగనమల మండల వ్యాప్తంగా ఉన్న బలిజలందరిని కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో అనంతపురం మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, తరిమెల రామాంజనే యులు, గంగాధం పాల్గొన్నారు.

తెదేపా శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పెనుకొండ: రాబోయే ఎన్నికల్లో గెలిపు కోసం అధికార పార్టీ నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారు. ఓట్ల తొలగింపు విషయంలో తెదేపా శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత అన్నారు. శుక్రవారం ఆమె తన కార్యాలయంలో పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఓటు అనే ప్రజల ప్రాథమిక హక్కు, కనీసం ఓటును సద్వినియోగం చేసుకోనీయకుండా అక్రమంగా వైకాపా నాయకులు ఓట్లు తొలగిస్తున్నారు. తప్పుడు హామీలతో దొంగ ఓట్లతో విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లి ఎన్నికల్లో గెలుపొందాలని వైకాపా కుట్రలు చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో పెద్దఎత్తున తెదేపా నాయకులు, సానుభూతిపరుల ఓట్లు తొలగించే కుట్రకు వైకాపా తెరలేపిందని విమర్శించారు. ప్రతిపక్షపార్టీలను లక్ష్యంగా చేసుకొని వాలంటీర్ వ్యము ద్వారా వివరాలు సేకరించుకొని ఓట్లు తొలగించే కుట్రలు చేస్తున్నారు.

IN THE COURT OF THE II nd Addl junior Civil Judge Anantapuramu

O.S.No. 808/2023

Between :

(1) Nagireddy Sudhakar Reddy (2) Parla obi Reddy

and .... Planitiffs

Chennuru Mahammad Akram ... Defendent

Notice to Defendent

To,

Chennuru Mahammad Akram S/o Late Chennuru Khajamiya
Residing at D/No.9/284, Guljarpet, Anantapuramu Town & Dist

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 08-01-2024వ తేదీ ఉదయం 10-30 గంటలకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీలేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవెలను. లేనియడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

B.Nalla Reddy, Advocate, Anantapuramu

Cell : 7702983833

మైక్రో బయాలజీ హెచ్ఐవి ల్యాబ్‌కు ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి అవార్డు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని మైక్రో బయాలజీ విభాగం హెచ్ఐవి ల్యాబ్ నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఆఫ్ లాబొరేటరీస్ అర్హత ప్రశంసాపత్రాన్ని సాధించినట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు తెలిపారు. హెచ్ఐవి వ్యాధి నిర్ధారణ పరీక్షలలో భాగంగా వైరల్ లోడ్ ఎస్టిమేషన్ సెంటర్, సిడి4 కణాల పరీక్ష కేంద్రం, స్టేట్ రిఫరెన్స్ లేబరేటరీ, ఐసి టిసి, పిపిటిసిటి కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు అద్భుతంగా పాటించినందుకు ఎన్ ఎబిఎల్ అక్రిడిటేషన్ సర్టిఫికెట్ పొందినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇదివరకు డాక్టర్ కె.ఎస్ఎస్ వెంకటేశ్వరరావు ప్రిన్సిపాల్ గా ఉన్న సమయంలో వీఆర్డిఎల్ ల్యాబ్‌కి ఎన్ఏబిఎల్ ప్రశంస పత్రం 2017 వ సంవత్సరంలో వచ్చిందని, ఇప్పుడు హెచ్ఐవి ల్యాబ్‌కి కూడా రావడం సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ మాణిక్యరావు తెలిపారు. ఇది మా కళాశాలకే గర్వకారణం అని, మైక్రో బయాలజీ సిబ్బంది కృషి దేనికి కారణం అని తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మైక్రో బయాలజీ ల్యాబ్ లో అన్నింటిలోనూ నాణ్యత ప్రమాణాలను అద్భుతంగా పాటించడం వలన ప్రశంసా పత్రాలను పొందడం జరుగుతుందని ఇది స్ఫూర్తిదాయకమని, కోవిడ్ సమయంలోనూ వారి సేవలో అనన్య సామాన్యమైనవని తెలిపారు. హెచ్ఐవి ల్యాబ్ సిబ్బంది డాక్టర్ అనురాధ, డాక్టర్ నాగమణి, దామోదర్, చంద్రమోహన్, చంద్రశేఖర్, సుబ్బారెడ్డి,రేవతి,శ్రీరాములు, గురు ప్రసాద్, నరేష్, రూపేష్ లను మైక్రోబయాలజీ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ శాంతిరెడ్డి, మైక్రోబయాలజీ వైద్యులు డాక్టర్ హైమావతి, డాక్టర్ సరోజ, డాక్టర్ శైలజ, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ బసిరెడ్డి ప్రవీణ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రత్నహారిక, డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, సీనియర్ రెసిడెంట్లు డాక్టర్ లలితా భవాని, డాక్టర్ దివ్య పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా సరిదిద్దాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఈనెల 2,3, తేదీలలో జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని, తప్పులు లేకుండా ముసాయిదా ఓటర్ల జాబితా సరిదిద్దాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ముఖేష్ కుమార్ మీనా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ముసాయిదా ప్రచురణ నుంచి నేటి వరకు పెండింగ్లో ఉన్న ఫారములు 18 ఏళ్లు నిండిన యువ ఓటర్ల నమోదు, ఓట్ల చేర్పులు తాగింపులు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, పరిష్కరించాలని ఎన్నికల ప్రధాన అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డి ఆర్ ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీనా మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాను వంద శాతం తప్పులు లేకుండా బాధ్యతాయుతంగా రూపొందించాలని అందుకు కమిషన్ జారీ చేసిన మార్గదర్శలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ముసాయిదా జాబితాలో చేర్పులు తొలగింపులు తీసుకున్న పరిష్కార వివరాలను రాజకీయ పార్టీలకు అందజేయాలన్నారు. 2,3, తేదీలలో పోలింగ్ కేంద్రాలలో నిర్వహించే ప్రత్యేక శిబిరాలలో బిఎల్ఓలు ఉదయం నుంచి సాయంత్రం వరకు తప్పనిసరిగా ఉండే విధంగా కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగు పరిష్కారం చేయాలన్నారు. అర్హులైన ఒక్క ఓటర్‌ను కూడా తొలగించరాదని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ నియోజకవర్గ ఈఆర్వోలతో మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాలో ఒకే రకమైన ఫోటోలు ఒక ప్రాంతం నుంచి ఇంకొక ప్రాంతానికి మారిపోయినవి మృతులు వివరాలు ఒకే ఇంటి నెంబర్ పై 10 కంటే ఎక్కువ ఓట్లు ఒకే వ్యక్తి పై రెండు మూడు ఓట్లు అంతకన్నా ఎక్కువ ఉండడం వాటిని తొలగిం పుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. శని ఆదివారాలలో పోలింగ్ కేంద్రాలలో తప్పనిసరిగా ముసాయిదా ఓటర్ల జాబితా పై బిఎల్ఓ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలన్నారు. అభ్యర్థనలు తొలగింపులు కొత్త ఓటర్ల నమోదు దరఖాస్తు వివరాలను రిజిస్టర్ లో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తరచూ రాజకీయ పార్టీలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి సూచనలు పరిగణలోకి తీసుకోవాలన్నారు. మీడియాలో వచ్చిన వార్తలపై కూడా దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలన్నారు. తాము కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని పేర్కొన్నారు. వీసీలో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు కదిరి వంశీకృష్ణారెడ్డి, ధర్మవరం రమేష్ రెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ నేతలు విగ్రహ రాజకీయాన్ని మానుకోవాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం : కామ్రేడ్ విమలా ఫరూక్‌నగర్‌లో దివంగత మాజి ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహ నిర్మాణాన్ని వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం తెల్లవారుజామున మాజీ ముఖ్యమంత్రి విగ్రహ నిర్మాణంపై జరిగిన గందరగోళంపై జాఫర్ ఘాటుగా స్పందించారు. దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు చందంగా 2011 లో విగ్రహ నిర్మాణానికి అప్పటి కలెక్టర్ అనుమతులిస్తే వైసీపీ నాయకులు ఇప్పుడు విగ్రహం పెట్టాలని చూడటం సరికాదని గుర్తు చేశారు.కమ్యూనిష్టు నాయకురాలు కామ్రేడ్ విమలా ఫరూక్ పేరుతో కాలనీని నిర్మిస్తే అక్కడి ప్రజలతో చర్చించకుండా రాత్రికి రాత్రే కాంగ్రెస్ పార్టీ నాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం వైసీపీ నాయకుల తెలివితక్కువ తనానికి నిదర్శనమని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, టీడీపీ,జనసేన పార్టీల నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో విఫలం

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పూర్తిగా విఫలమైనారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి తెలిపారు. కొత్త చెరువులోనే దర్గావీధి ముస్లిం కాలనీ లో శుక్రవారం సాయంకాలం బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ప్రతి ఇంటా తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటువేసి గెలిపించాలని కోరారు. సబ్సిడీ పథకాల పేరుతో రాష్ట్రంలో రెండున్నర లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు. గ్రామాల్లో ఎక్కడే కానీ అభివృద్ధి పనులు నిర్వహించిన పాపనపోలేదన్నారు. ప్రకృతి సంపద అయిన ఇసుక కొండలు గుట్టలు మట్టిని తవ్వేసి అమ్ముకుంటున్నారన్నారు. అధికారులూ ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు అన్నారు. ట్రాక్టర్ ఇసుక కొనుగోలు చేయాలంటే రూ.5 వేలు చెల్లించాలన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలు ఇల్లు నిర్మించుకోవాలంటే ఆర్థిక ఇబ్బందులతో సతమ తమవుతున్నారని, గత టిడిపి ప్రభుత్వ హాయంలో ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించామన్నారు. సర్పంచులకు కేంద్రం నుండి వచ్చే నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వమే వాడుకుం టున్నందున గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు.రోడ్లు ఎక్కడ చూసినా గుంతలు శిథిలావ్యవస్థకు చేరాయని ప్రయాణం

గర్భిణులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలి..

- మానవతా సంస్థ డైరెక్టర్ ఆంజనేయ చౌదరి

విశాలాంధ్ర-ధర్మవరం: గర్భిణులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధలు కనపరచాలని మానవతా సంస్థ డైరెక్టర్ ఆంజనేయ చౌదరి, దుర్గానగర్ అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ చంద్రిక తెలిపారు. శుక్రవారం పట్టణంలోని దుర్గా నగర్ లో గల అర్బన్ హెల్త్ సెంటర్లో డాక్టర్ చంద్రిక ఆధ్వర్యంలో మానవతా సంస్థ నేతృత్వంలో 65 మంది గర్భిణీలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు తమకు ఎక్కువ సంతోషంగా ఉందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులలో చెకప్‌లు చేసుకొని, తగిన వైద్య చికిత్సలు కూడా పొంది అక్కడే ప్రసవాలు చేయించుకోవాలని తెలిపారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. కార్యక్రమంలో మానవతా సంస్థ కార్య దర్శి చిన్నప్ప, అధ్యక్షులు తల్లం నారాయణ మూర్తి, సహాయ కార్యదర్శి మంజునాథ్, డైరెక్టర్లు నరసింహారెడ్డి, చంద్రశేఖర్, నాగభూషణం, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వనభోజనాన్ని విజయవంతం చేయండి

యోగా అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 10వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ధర్మవరం చెరువు దగ్గర గల ఏడు మరువ దగ్గర శ్రీ ఆంజనేయస్వామి ఆశ్రమం నిర్వహిస్తున్నట్లు యోగ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాలను యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. తదుపరి వారు మాట్లాడుతూ యోగ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు స్నేహితులు కార్తీక వనభోజవ ఉత్సవాల్లో పాల్గొనాలని, సాంస్కృతిక తదితర కార్యక్రమాలు కూడా ఉంటాయని తెలిపారు. ముఖ్య అతిథులుగా సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్న కుమార్ సోలిగార్ల వెంకటేశులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కరెంటు ఆది, తిరుమలేష్, సహకారదర్శి ఈశ్వరయ్య,ట్రెజరర్ కట్టా రవి, యోగ ఆర్గనైజర్ నర్సింహులు, రామన్న, లక్ష్మయ్య ,వేణుగోపాల్, నాగరాజు, సుబ్బయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో ఘనంగా ఉరుసు..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల ఖాద్రి రోజా ఏ ముబారక్ హజరత్ సయ్యద్ మహమ్మద్ షా ఖాదర్ వలీ 97వ ఉరిసే షరీఫ్ వేడుకలు అత్యంత వైభవంగా ఈనెల 29 నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు నిర్వహిస్తున్నామని గౌరవ అధ్యక్షులు సోలిగాల్ల వెంకటేశులు, ప్రధాన కార్యదర్శి హైదర్ వలీ, కోశాధికారి ముక్తియార్, సహకార దర్శి వెల్దుర్తి బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మూడవరోజు గంధంతో ఈ వేడుకలు ప్రారంభమైనాయని తెలిపారు. దాతల సహాయ సహకారాలతో కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉరుసు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం భయాష్ అనే ఉపన్యసించారు. హైదరాబాద్ టీవీ సింగర్ సాఫియా వార్షి, చాంద్ ఆతీష్‌లచే ఏర్పాటు చేసిన కవాలీ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. డిసెంబర్ 2వ తేదీన గొప్ప కవ్వాలి ప్రోగ్రాంలు కూడా ఉంటాయని తెలిపారు. దర్గా కమిటీ ఆధ్వర్యంలో భక్తాదులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షులు కాజా హుస్సేన్, ఉపాధ్యక్షులు మహబూబ్ అలీ, ప్రధాన కార్యదర్శి హైదర్ వలీ, సహకార దర్శి బాబా ఫక్రుద్దీన్, కోశాధికారి ముక్తియార్, దర్గా ముజాఫర్ ఖాద్రీ నవాజ్, కమిటీ సభ్యులు రోషన్ జమీర్ అండ్ బ్రదర్స్, బాబావాలి, జబీబుల్లా, హాజీవుల్ల ,కాజా హుస్సేన్, మెహబూబ్ వలి, ఖాదర్ వలీ, షాషావలి పాల్గొన్నారు.

అవగాహనతోనే హెచ్ఐవి నియంత్రణ

- కలెక్టర్ అరుణ్ బాబు

విశాలాంధ్ర-పుట్టపర్తి : హెచ్ఐవి నియంత్రణ అవగాహనతోనే సాధ్యమని ముఖ్యంగా యువతకు హెచ్ఐవి పట్ల అవగాహన కల్పించాలని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుంచి మొదలై స్థానిక సత్తెమ్మ గుడి వద్ద మానవహారంగా ఏర్పడి ముగిసింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు గత నెల 20వ తేదీ నుంచి అనేక రకాల కార్యక్రమాలు చేపట్టామని ఉన్నత పాఠశాలలలో, కళాశాలలలో విద్యార్థులకు వక్తృత్వ వ్యాసరచన పోటీలు, హై రిస్క్ గ్రూపు వారికి అవగాహన కల్పించేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు అందించామన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాలలో జరిగిన సమావేశంలో జిల్లాలో మెరుగైన పనితీరు కనపరిచిన హెచ్ఐవి పరీక్ష కేంద్రాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు జ్ఞాపికలు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏరియా ఆసుపత్రి కదిరిలోని ఐటిపిసి కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చిలమత్తూరులోని ఆసుపత్రికి హిందూపురం జిల్లా ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రం బత్తలపల్లిలోని ఆర్‌డిటి కేంద్రం పెనుకొండ జన జాగృతి ప్రివెన్షన్ యూనిట్ వారికి వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రశంస పత్రాలు జ్ఞాపికలు అందజేశారు. ర్యాలీలో మున్సిపల్ చైర్ పర్సన్ తుంగ ఓబుల పతి, మున్సిపల్ కమిషనర్ రామ్ భూపాల్ రెడ్డి, ఐసిడిఎస్ లక్ష్మి కుమారి, క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ తిప్పయ్య, డాక్టర్ కృష్ణయ్య, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి విశ్వనాథ్, ఎయిడ్స్ నియంత్రణ డిపిఎం వెంకటరత్నం, జన జాగృతి సంస్థ డైరెక్టర్ బలరాం, టీ బి సూపర్వైజర్ త్రిలోక్ నాథ్ అధికారులు బుక్కపట్నం ప్రభుత్వ డైట్ కళాశాల విద్యార్థులు, ఐటిఐ కాలేజీ విద్యార్థులు, మంగళకర విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల ఇంటి పట్టాల పంపిణీ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కదిరి: మున్సిపాలిటీ పరిధిలో ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా బైపాస్ రోడ్ సమీపాన సర్వేనెంబర్ 21 లో పేదలకు పంపిణీ చేస్తున్న ఇంటి పట్టాల స్థలాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలందరికీ ఇంటిని అందజేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని, ఇందులో భాగంగా డిసెంబర్ 21న పేదలకు పంపిణీ చేస్తామన్నారు. ఇంటి పట్టాలకు లేఔట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. లే అవుట్‌లోని రాళ్లు కంప చెట్లను తొలగించి త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ సునీత, సర్వేయర్లు కౌన్సిలర్లు వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లను పూర్తిస్థాయిలో నిర్మూలించాలి

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గంలో దొంగ ఓట్లను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని, దొంగ ఓట్లు సమాజానికి ఎంతో హానికరమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు తమ స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ 25వేలకుపైగా దొంగ ఓట్లను ఆధారాలతో సహా ఈఆర్వోకి అందించడం జరిగిందని, అయినప్పటికీ వాటిని నిర్మూలించడంలో అలసత్వం జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా టిడిపి వారు బిఎల్ఓ లను బెదిరిస్తూ, దొంగ ఓట్లకు కొమ్ముకాస్తుండడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఇట్లా పనులు చేయడమే కాక వైఎస్ఆర్సిపిపై బురద చల్లడం హేయమైన చర్య అని తెలిపారు. దొంగ ఓట్లను నిర్మూలించాలని తాము 2019 నుండి పోరాటాలు చేస్తూనే ఉన్నామని తెలిపారు. నియోజకవర్గంలో 25వేల దొంగ ఓట్లు ఉన్నాయని తమ శ్రేణుల ద్వారా ఇంటింటా సర్వే జరిపి ఆధారలతో సహా ఈఆర్ఓకి అందించామని అన్నారు. ఈఆర్ఓ అధికారి కూడా వాస్తవమని తెలిపారన్నారు. వీటిలో 5000 దాకా మృతి చెందిన వారు, 10,000 పర్మనెంట్ షిఫ్టింగులు, 4000 ఓట్లు రెండు ప్రాంతాలలో ఓటు కలిగి ఉన్నట్లు ఎన్నికల సంఘం నిర్ధారించడం జరిగిందన్నారు. తాము తెలిపినట్లు 25 వేల దొంగ ఓట్లను తీసివేయడంలో బియ్యం నిర్లక్ష్యం చేయడం తగదని తెలిపారు. అంతేకాకుండా బీఎల్వోలు కొత్త ఓటర్లు నమోదు చేసే ప్రక్రియలో నిబంధనలు పాటించడం లేదని, నూతన ఓట్లు నమోదు చేసేటప్పుడు ఇంటింటా సర్వే చేయకుండా గ్యాస్‌బిల్లు డోర్ నెంబర్ ఆధారంగా ఎక్కించడం వల్ల దొంగఓట్లు చేరే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. బీఎల్‌వోలు పారదర్శకంగా తమ విధు లను నిర్వర్తించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిటాల శ్రీరామ్ నియోజకవర్గంలో 17,000 దొంగ ఓట్లు ఉన్నా యని తాము ఈఆర్‌ఓకే ఫిర్యాదు చేస్తే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పునాదులకు కూడా ఓట్లు ఎక్కించిన ఘనత టిడిపి దేనిని తెలిపారు. స్థానికంగా ఉండే వారికే ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవితమంతా ఒక ఫేక్ అని ఆరోపించారు. రాష్ట్రం విడిపోవడానికి ప్రధాన కారణ మైన కాంగ్రెస్ పార్టీతో తెలంగాణలో మద్దతు తెలిపిన టిడిపి, చంద్ర బాబు రాష్ట్ర ప్రజలకు ఏమి సంకేతం ఇస్తారని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో సేవా మిత్రా యాప్‌ను పెట్టిన టిడిపి, ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి, ఓటీపీ అడుగుతూ ఓటర్లను తొలగించేందుకు పెద్దఎత్తున కుట్ర పన్నుతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నియోజకవర్గంలో దొంగ ఓట్ల నిర్మూలన అయ్యే వరకు పోరాటాలు ఆపేది లేదన్నారు.

హెచ్ఐవి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

శక్తి మైత్రి మహిళా సంఘం సభ్యులు

విశాలాంధ్ర-ధర్మవరం: హెచ్ఐవి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శక్తి మైత్రి మహిళా సంఘం సభ్యులు తెలిపారు. శుక్రవారం సిబిఓ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలో హెచ్ ఆర్‌జిఎస్‌లతో వొకేషనల్ అండ్ జనరల్ జూనియర్ కళాశాల బాలురు బాలికల సహకారం తో అవగాహన, మానవహార ర్యాలీ నిర్వహిం చారు. తదుపరి అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గోడపత్రికలను డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ. సెల్వియా సాల్మన్, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్, పిప్ యూనిట్ డాక్టర్లు- శ్రావణి, మెడికల్ ఆఫీసర్ బాలాజీ, ఐసిటిసి కౌన్సిలర్ అరవింద్, ప్రాజెక్టు డైరెక్టర్ రాధమ్మ తదితరులచే విడుదల చేశారు. అనంతరం వనమాల ప్రాజెక్టు మేనేజర్ మహబూబ్ బాషా, సెల్వి సాల్మన్ మాట్లాడుతూ హెచ్ఐవి ఏ విధంగా వస్తుంది? పరీక్షలు ఎక్కడ చేస్తారు? అన్న విషయా లను తెలియజేశారు. అదేవిధంగా హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ఉచితంగా ఏఆర్టి మందులు కూడా ఇవ్వడం జరుగుతుందని, హెచ్ఐవి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు ఆ వ్యాధి రాకుండా మందులు ఉపయోగించి రక్షించుకొనవచ్చునని వారు తెలిపారు. తదుపరి ప్రజలకు కరపత్రాలను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వనమాల, భార్గవి, శక్తి మైత్రి మహిళా సంఘం ప్రాజెక్ట్ మేనేజర్ మహబూబ్ బాషా, ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమ్మ, 600 మంది విద్యార్థినీ విద్యార్థులు, జూనియర్ కళాశాల అధ్యాపకులు, శక్తి మైత్రి మహిళా సంఘం సిబ్బంది, ఓఆర్‌డబ్ల్యులు, పిఇలు, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ రూరల్ కమిటీ ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం యూటీఎఫ్ మండల శాఖ రూరల్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశామని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సేట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం వారు కార్యాలయంలో మాట్లాడుతూ అధ్యయనం, అధ్యపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో, నిరంతరం విద్యారంగ పరిరక్షణకై ఉపాధ్యాయుల సంక్షేమం హక్కుల సాధనకై, పోరాడుతున్న యూటీఎఫ్ ఏపీలోనే ఒక లక్షకు పైగా సభ్యత్వం కలిగి ఉన్న ఏకైక ఉపాధ్యాయ సంఘం అని, ప్రతి ఉపాధ్యాయుడు బలపరచాలని పిలుపునిచ్చారు. అనంతరం రూరల్ యూటీఎఫ్ అధ్యక్షులుగా ఎం.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.జనార్దన్ బాబు, గౌరవాధ్యక్షులుగా పి.అమర్, నారాయణరెడ్డి, ఉపాధ్యక్షురాలుగా పీ. తులసి, ఉపాధ్యక్షులుగా పి.వేణుగోపాల్, కోశాధికారిగా ఎం.వెంకట కిషోర్, జిల్లా కౌన్సిలర్‌గా పి.విజయభాస్కర్, ఎస్.రమీజాభి తోపాటు మండల కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ఆశయ సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు.

నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని చంద్రబాబు నగరకు చెందిన గీత వెంకటేష్ (64) శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు విశ్వదీప సేవా సంఘం వారికి నేత్రదానంపై సమాచారాన్ని అందించారు. ఈ సందర్భంగా విశ్వరూప సేవా సంఘం వారు కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి అంగీకారం తీసుకున్నారు. తదుపరి జిల్లా అంధత్వ నివారణ సంస్థ, హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ నాగరాజు మృతిని నేత్రాలను సేకరించారు. దీంతో మృతి చెందిన కేత వెంకటేష్ తన నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్రదాతగా చిరస్థాయిగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. తదుపరి విశ్వదీప సేవా సంఘం వారు కుటుంబ సభ్యులైన గణేష్‌విజయ్, సుగుణ, నిర్మల వరలక్ష్మి సుబ్రహ్మణ్యం వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవస్థాపకులు కోళ్లమెరం చంద్రశేఖర్‌రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి



విశాలాంధ్ర-ధర్మవరం: ఎయిడ్స్‌పై నేటి యువతీ యువకులు తప్పనిసరిగా అవగాహన చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, ఏపీ మోడల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, తెలిపారు. శుక్రవారం కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ అవగాహన దినోత్సవం నిర్వహించారు. తొలుత పట్టణంలోని పలు కూడలిలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, మానవహారంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపాల్‌నాయక్, ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిసోకిన వారి పట్ల ఆదరణ కనపరచాలని తెలిపారు. నేటి కాలంలో షుగర్ బీపీ వ్యాధులపై కూడా ప్రజలందరూ తప్పనిసరిగా వైద్య చికిత్సలను పొందాలని తెలిపారు.. కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏపీ మోడల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు త్రివేణి, అధ్యాపకులు షమీవుల్ల, కిరణ్‌కుమార్, భువనేశ్వరి, పావని, పుష్పావతి, సౌజన్య, సరస్వతి, స్వామి, హేమావతి, ఇంకా భాగ్యలక్ష్మి, శ్రావణి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ రేషన్ అందించాలి..

విశాలాంధ్ర-గోరంట్ల: రేషన్ కార్డులు పొందిన ప్రతి ఒక్కరికీ రేషన్ సరుకులు అందించాలని ఎలాంటి అక్రమాలకు పాల్పడిన చర్యలు తీసుకుంటామని డీఎస్ఓ వంశీకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు... గోరంట్ల మండలంలోని గోరంట్ల, కసిరెడ్డిపల్లి, తిప్పరాజు పల్లి లలో గల 1, 4, 5 షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొంతమంది డీలర్లు తక్కువ తూకాలు ఇస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని ఇకనుండి ఎవరైనా తక్కువ తూకాలు ఇస్తున్నట్లు ఫిర్యాదులు అందితే వెంటనే వారి షాపులు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా డోర్ డెలివరీ వాహనాలు కూడా వస్తున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ రంగనాయకులు 3, 40,43 రేషన్ షాపులను తనిఖీ చేశారు.

సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ



విశాలాంధ్ర-రొద్దం: మండలంలోని కోగిర సచివాలయంలో శుక్రవారం మాజీ మంత్రి పెనుగొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ సంక్షేమ పథకాల జాబితా బోర్డును సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైకాపా జెండా ఆవిష్కరించారు. ఇదే సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గృహసారథులు, ప్రజాప్రతి నిధులు, నాయకులు సంక్షేమ పథకాల మేనిఫెస్టో హామీలు రాష్ట్ర అభివృద్ధి గణాంకాలతో కూడిన కరపత్రాలను జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక ప్రజలకు చేసిన మంచిని వివరించడంతో పాటు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపరచక ప్రజలను ఎలా మోసం చేసిందో వివరించారు.

ఉపాధ్యాయులు మెలకువలతో కూడిన విద్యను బోధించాలి

- డీఈఓ మీనాక్షి..

విశాలాంధ్ర- బుక్కపట్నం: ఉపాధ్యాయులు విద్యార్థులకు మెలకువలతో కూడిన విద్యను బోధించాలని జిల్లావిద్యాశాఖ అధికారి మీనాక్షి తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోనితెరు బజార్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి రెండవ తరగతి పాఠశాలలో విద్యార్థుల నోటు పుస్తకాలు క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయులు నోటు పుస్తకాలు తనిఖీ చేశారా లేదా అని గమనించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మెలకువతో కూడిన విద్యనం దించాలని వెనుకబడిన విద్యార్థు లను గుర్తించి చదవడం రాయ దం నేర్పించాలని ఉత్తమ విద్యనందించాలని సూచిం చారు. అన్నిరకాల శిక్షణ పొంది విద్యార్థులకు విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందాలంటే జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలి

ఆర్డీజీ 34:

విశాలాంధ్ర - అగళి : రానున్న 20204 ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకోంటేనే సంక్షేమ పథకాలు అందుతాయని మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ మండల జెసిఎస్ కన్వీనర్ మహీంద్రా తెలిపారు. మండల పరిధిలోని పి. బ్యాడిగేరా గ్రామసచివాలయం లో శుక్రవారం వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జగన్ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు సంబందించిన బోర్డును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారన్నారు. సంక్షేమ పథకాలు అందాలంటే 2024వ సంవత్సరంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా జగనే ముఖ్యమంత్రిని చేసుకోవాలని జగన్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికె దక్కుతుందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి అమలు పరిచారన్నారు. గతంలో జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగేవారని ప్రస్తుతం మీ ఇంటి దగ్గరికే సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. అనంతరం పార్టీ

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 02,డిసెంబర్ 2023

కదిరి- రాయచోటి రోడ్డు కోసం సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రీలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-కదిరి: కదిరి రాయచోటి రోడ్డు నిర్మాణం చేపట్టాలంటూ పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద సీపీఐ (ఎంఎల్)లిబరేషన్ అధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ లిబరేషన్ కడప జిల్లా కార్యదర్శి గుజ్జులా రమణయ్య, కదిరి డివిజన్ ఇంచార్జి యదళ్ళ రాజేష్ మాట్లడుతూ కదిరి నుండి ఎన్పీ కుంటకు వెళ్ళాలంటే ప్రాణాలను అరచేతిలో పట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తోందనీ నిత్యము ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ఆ రోడ్లో వెళ్తే ఏ వాహనం ఎక్కడ ఆగిపోతుందో తెలియక ప్రయాణి కులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఎదైన అత్యవసరంగా కదిరికి రావాలన్నా పోవాలన్నా నరకయాతన ప్రయాణం తప్ప తప్ప లేదన్నారు. రోజువారీగా ప్రమాదాలు జరుగుతూ ఉన్నా అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన సమాధానం లేదనీ ఇందు కారణంగా రిలే నిరాహారదీక్షలు ప్రారంభిం చామని తెలిపారు.ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి రోడ్డు వెంటనే లేకుంటే భవిష్యత్తులో ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలియజేస్తున్నాను. కార్యక్రమంలో ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షుడు నరసింహ,మధు, శివయ్య, గణేష్, వీరప్రసద్, హర్ష, మధు సుధన్, దేవ, శంకర్, మల్లి,మోహన్ పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-యాడికి : బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా యాడికి మండలం కమల పాడు, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో తాడిపత్రి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జెసి అస్మిత్ రెడ్డి, యాడికి మండలం తెలుగు దేశం నాయకులు,కార్యకర్తలు,జనసేన నాయకులతో కలిసి పర్యటించారు. ముందు గా కమలపాడు గ్రామంలో ప్రతి ఇల్లు తిరిగి క్షేమ సమాచారాలు తెలుసు కున్నారు. మినీ మేనిఫెస్టోలోని పథకాలు ప్రజలకు వివరించారు. గ్రామస్తులు సమస్యలు తెలుపగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వీరారెడ్డిపల్లి గ్రామంలో కూడా పర్యటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, జనసేన మండల కన్వీనర్ సునీల్,రవికుమార్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, నాగలిం గేశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, కులశేఖర్ నాయుడు,మెకానిక్ బాబు,విక్రమ్, భయపు రెడ్డి, శ్రీహరి, గోపాల్ నాయుడు, నెట్టికంటి, నీలకంఠ రెడ్డి, దివాకర్ రెడ్డి, గోపాల్, కమలపాడు సర్పంచ్ కంబగిరి, లక్ష్మణ్, రాజారెడ్డి, నాగేశ్వర్, భాస్కర్, సరభారెడ్డి, బాలు, నగేశ్, సమీర్, దాదాభాష, గంగాధర్ పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-రాయదుర్గం,రూరల్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రభుత్వ వైపు కాపు రామచంద్రారెడ్డి ప్రారంభించారు. మాస్ ఎడ్యుకేషన్ ఐసిటిసి. రోగం సంయు క్తంగా పట్టణంలో అవగాహన ర్యాలీని చేపట్టారు, పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి వినాయక సర్కిల్ వరకు ఏర్పాటు చేసిన ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. ఎయిడ్స్ వ్యాధి సోకకుండా పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ పోరాల్ల శిల్ప పట్టణ కన్వీనర్ శివప్ప మునిసి పల్ వైస్ చైర్మన్‌లు వలీ భాష శ్రీనివాస్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి ఐ సి టి సి సిబ్బంది మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ 15వ వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జున ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక శివరామరెడ్డి కాలనీలో వృద్ధులకు,వికలాంగులకు వితంతువులకు పింఛన్లనుపంపిణీ చేశారు. మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదీనే ప్రభుత్వం సామాజిక పింఛన్లను పంపిణీ చేయడం పట్ల లబ్ధిదారులు అందరు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దీపారాధనోత్సవాలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: ప్రముఖ దర్గాహెన్నూరు సర్మస్ హుసేన్సీ స్వామి ఉరుసు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భక్తిశ్రద్దలతో రెండవ దీపారాధ నోత్సవాలు నిర్వహించారు. స్వామివారి దర్గాలో భక్తులు స్వామివారిని దర్శిం చుకుని నూనె వస్తువులతో దీపారాధన నిర్వహించారు. అనేక మంది భక్తులు, మహిళలు తరలివచ్చి స్వామి దర్గా చూట్టూ దీపారాధనోత్సవాలు నిర్వహించ డంతో దీపకాంతులతో దర్గా వెలుగొందింది. అనేక మంది స్వామిని ద ర్శించుకుని పూలమాలలు సమర్పించి, చక్కెర చదివింపులు నిర్వహించుకు న్నారు. ఈ సందర్భంగా భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు నిర్వహకులు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. నేడు శనివారం ఉరుసే షరీఫ్ దేవుని సవారి రాత్రికి జరుగుతుందన్నారు.

బాల్య వివాహాలు ,రక్తహీనత పై అవగాహన



విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం మండల పరిధిలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు,రక్త హీనత పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎన్సిసిసి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బి. చంద్ర శేఖర్, హిందూపురం ప్రాజెక్ట్ సి డి పి ఓ. రెడ్డి రమణమ్మ , కళాశాల ప్రిన్సిపాల్ మురళి మోహన్, ఐసిడిఎస్ శాంతి, అనిత, కళాశాల అధ్యాపకులు , విద్యార్థిను లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసిసి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బి. చంద్ర శేఖర్ మాట్లాడుతూ, కిశోర బాలికలకు రక్త హీనత గురించి వివరించి, దానికి సంబంధించిన కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి తెలియజేసారు. విద్యార్థులు చిరుతిండ్లు మానేసి రక్త హీనతను తగ్గించే ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలనీ ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100, 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు.

బోధనేతర పనులతో సామర్థ్యాలు సాధించడం ఎలా..?

విశాలాంధ్ర-ఎన్పికుంట: పాఠశాలల్లో చదివే విద్యార్థు లు తరగతుల వారీగా అభ్యసనా సామ ర్థ్యాలు సాధించి నట్లు ఉపాధ్యాయులు స్వీయ ధ్రువీకరణ ఇవ్వాలనే నిబంధనను రాష్ట్రోపా ధ్యాయ సంఘం పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మని రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి ప్రసాద్‌రెడ్డి తెలిపారు.శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌టియు నూతన మండల కమిటీ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులు గా రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా వీర మహేశ్వర, ఆర్థిక కార్యదర్శిగా ధనంజయ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చరణ్,తిరుమల ప్రసాద్, కార్యదర్శులుగా రమేష్ కుమార్, ఆంజనే యులు జిల్లా కౌన్సిలర్లుగా హరి ప్రసాద్ రెడ్డి, జవహర్, రామాంజులు, వెంకటేశ్వర్లు ,రమణ నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షు లు హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జనగణన, ఎన్నికల నిర్వహణకు తప్ప మరి ఇతర పనులకు ఉపాధ్యాయు లను ఉపయోగించకూడదని ఓవైపు విద్య చట్టం చెబుతున్నా తోసి రాజని నాడు-నేడు పనులు, మరుగు దొడ్ల ఫొటోలు, మధ్యాహ్న భోజనం ఫోటోలు, యాప్ లో చిక్కిలు, గుడ్లు నమోదు చేయడం, జేవికే, ఎస్ఐ ఎంఎస్, అక్కడమిక్ మానిటరింగ్ యాప్, సి ఆర్ యాప్ తదితర రకరకాల యాపులతో ఉపాధ్యాయు లను బోధ నకు దూరం చేస్తూ బోధినేతర పనులను అప్పజెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.తక్షణం బోధనే తర పనులను బాధ్యతనుండి ఉపాధ్యాయులను మినహా యించాలని,జిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పొందరించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న డిఎ, పిఎఫ్, ఏపీజి ఎల్ఐ, ఆర్జిత సెలవుల బకాయిలను తక్షణం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో మద్యపాన నిషేధం ఏమైనట్లు

విశాలాంధ్ర-కదిరి: రాష్ట్ర వ్యాప్తంగా మద్యపాన నిషేధాన్ని ఏర్పాటు చేస్తానన్న హామీ ఏమైందని టీడీపీ ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 2019 సార్వత్రిక ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విడతల వారిగా విడతల వారీగా నిషేధం చేస్తానని చెప్పి నాలుగున్నర సంవత్సరం కావస్తున్న ఇప్పటివరకు చేసింది ఏమి లేదన్నారు. ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్పా చేసింది శూన్యమన్నారు. కదిరి యూనిట్ గా తీసుకుంటే మద్యం షాపులు 20% పెంచారన్నారు. కర్ణాటక మద్యం విచ్చల విడిగా వైసీపీ నాయకులు వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలను చైతన్య పరచి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పూలే విగ్రహం వద్ద చెప్పిన మాట నిజం చేసి చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు రాజశేఖర్ బాబు, డైమండ్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-బుక్కపట్నం: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మక్బూల్ హుస్సేన్ మాటా డుతూ ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు. అనంతరం విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వర ప్రసాద్, ఓబులేసు, దస్తగిరి,గంగరాజు రామాంజనేయులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు మరమ్మత్తు చేయించిన విద్యాధికారి భాస్కర్

విశాలాంధ్ర - అగళి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యాధికారులు భాస్కర్,చంద్రశేఖర్ నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెను ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలని ఏజెన్సీకి సూచించారు. అదేవిదంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ పాఠశాల మైదానం లో విద్యార్థులకు చేతికందే స్థాయిలో ఉన్న విద్యుత్ తీగలను మరమ్మత్తులో భాగంగా ఎంఈఓ భాస్కర్ తన సొంత ఖర్చులతో 3000 రూపాయలు చెల్లించి అదనపు విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి తాత్కాలికంగా సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు ప్రధానోపాధ్యాయులు వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు బాగుచేయాలని వినతి

విశాలాంధ్ర-ఓడిసీరూరల్: శుక్రవారం మండలంలోని వెంకటాపురం మరియు కుంట్లపల్లి పంచాయతీ మీదుగా పోయే తారు రోడ్డు విపరీతమైన గుంతల మయం కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డుకు అటు ఇటు కంపచెట్లు పెరిగి , విపరీతంగా మలుపులు ఉండడంతో వచ్చే వాహనాలు కనిపించవని దీనివలన ప్రమాదాలు జరిగే అవకాశం చాలా ఎక్కువగా ఉన్నాయని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కుంట్లపల్లి నుంచి తుమ్మల పోయే రోడ్డులో రెండు రోజుల క్రితం ఒక వ్యక్తి యాక్సిడెంటుకు గురై దుర్మరణం చెందాడని గుర్తు చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను త్వరితగతిన పూర్తి చేయాలని ఓ డి చెరువు మండల ఎంపిడివో వరలక్ష్మికి, ఈ ఓ ఆర్ డి రాజశేఖర్ కు సుక్రవారం విశ్వభారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుతోడు రామచంద్ర, మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరికృష్ణ, మహిళా మోర్చా నాయకురాలు వెంకటలక్ష్మి, ఓబీసీ మోర్చా నాయకులు వెంకటేష్, శ్రీనివాసులు, మణికంఠ మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణంకు భూమి పూజ

విశాలాంధ్ర-లేపాక్షి : కొద్ది రోజుల్లోనే అమ్మవారి దేవాలయ నిర్మాణం పూర్తి చేసి గ్రామ దేవతగా నిలుపుతానని కాలనీవాసులు తెలిపారు. మండలంలోని పులమతి పంచాయితీ పరిధిలోని ఎస్ఆర్ఎంయు కాలనీ లో శుక్రవారం ఉదయం ముత్యాలమ్మ దేవస్థానం నిర్మాణం కోసం స్థానిక గ్రామ పెద్దలు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా అక్కడ ప్రతిమలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంకు గ్రామ పెద్దలు అశ్వత్తనారా యణ. జయరాం, నరసప్ప, నారాయణప్ప, హను మంతు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రారంభమైన అన్నదానం

విశాలాంధ్ర- బత్తలపల్లి : స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. శనివారం మధ్యాహ్నం దేవాలయ ఆవరణంలో స్వామివారి మాలాదరణ భక్తుల కోసం ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కావున అయ్యప్ప భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 41 రోజులపాటు భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏటా కూడా ప్రతి ఏటా లాగే జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జక్కంపూటి పురుషోత్తం చౌదరి, అక్కిం ప్రతాప్, అప్పస్వామి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర-గోరంట్ల: స్థానిక కృష్ణదేవరాయ జూనియర్ కళాశాల,ఎస్ పివిపిఎం డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా కళాశాలల ప్రిన్సిపాళ్లు విజయలక్ష్మి, భక్తవత్స లంల నేతృత్వంలో ఎన్ ఎస్ ఎస్ పిఓ లు ఆజాద్, రఘునాథరెడ్డి, బాల మోహ న్‌ల పర్యవేక్షణలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు మరియు ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు ప్రసంగిస్తూ ప్రపంచాన్ని గడగడలాడిస్తూ సమాజానికి ఉపద్రవంలా భయాన్ని సృష్టిస్తున్న ఎయిడ్స్ పట్ల అవగాహన పెంచుతూ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల న్నారు. ఎయిడ్స్ వ్యాధికి చికిత్స లేదు, మందులతోనే కొంత కాలం పాటు నియంత్రించవచ్చునని విచ్చలవిడి శృంగారం వలన, రక్త మార్పిడి వలన అపరిచిత వ్యక్తులతో శారీరక సంబంధాలు పెట్టుకోవడం వలన, ఎయిడ్స్ వ్యాధి సంక్రమిస్తుం దని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే ఒకరికి వాడిన సిరంజీలను మరొకరికి వాడకూడదని, రక్తదానం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు గోవింద్, శ్వేతా, శాంతి, నౌరీన్, రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

క్షయ రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-ఎంపీ కుంట: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణములో వైద్యాధికారిణి ఆసియా ఆధ్వర్యంలో పవర్ గ్రిడ్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి సహకారంతో శుక్రవారం 19 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు కదిరి టిబి యూనిట్ వారి ద్వారా పౌష్టికాహార కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ పౌష్టికాహార కిట్లలో ఒక్కొక్కరికి మూడు కిలోల రాగి పిండి,రెండు కిలోల కంది బేడలు,కిలో శెనగ విత్తనాలు,250 గ్రాముల వంట నూనె ఇవ్వడం జరిగింది. టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి నిర్మూలనకు పవర్ గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో కిట్లను పంపిణీ చేస్తున్నట్టు పవర్ గ్రిడ్ డిజియం చంద్రశేఖర్,మేనేజర్ ఆనంద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కదిరి ల్యాబ్ సూపర్వైజర్ విజయ్ కుమార్,ట్రీట్మెంట్ సూపర్వైజర్ అక్కాయమ్మ,సి హెచ్ వో నాగలక్ష్మి,పి హెచ్ ఎన్ శాంతమ్మ,ఎం పీ హెచ్ ఎస్ ఎఫ్ రాధమ్మ,ఎంపి హెచ్ ఎ రమేష్ రెడ్డి, ఏ ఎం యం శంకరమ్మ తదితర వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాపా నేతలు నన్ను బెదిరించలేదు

విశాలాంధ్ర-లేపాక్షి : కల్లు దుకాణం విషయం లో ఏ వైసీపీ నాయకులు నన్ను ఇప్పటివరకు మాట్లా డటం కానీ బెదిరించడం కానీ జరగలేదని లేపాక్షి చెందిన ఈడిగ రమేష్ శుక్రవారం ఉదయం ఒక ప్రకటనలో తెలి పారు. రెండ్రోజుల క్రితం మైదుగోళం గ్రామా నికి చెందిన వైసీపీ నాయకుడు కల్లు దుకాణ దారుడు మంజునాథ్ తనపై పలు ఆరోపణలు చేశా రన్నారు అందులో భాగంగా హిందూపురం నియోజక వర్గ వైకాపా నేత వేణు రెడ్డి తనను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరకపోతే తాను కల్లు అంగళ్లను మూసివేయిస్తానని బెదిరించి నట్టు మైదుగోళం మంజునాథ్ విమర్శలు చేశారని. వైకాపా నేత వేణురెడ్డి తనను ఇంతవరకు ఎలాంటి బెదిరింపులకు గురిచేయ లేదన్నారు. వైకాపాలో చేరమని డిమాండ్ చేయలేదన్నారు. ఇంతవరకు తనకు వేణురెడ్డితో ప్రత్యక్ష పరిచయాలు కూడా లేవన్నారు. తమ కల్లు అంగళ్లపై వేణురెడ్డి ఎలాంటి దాడులు చేయించ లేదని, అయితే మండలంలో తాము నిర్వహిస్తున్న కల్లు అంగళ్లను వైకాపా నాయ కుడు మైదుగోళం మంజునాథ్ బలవంతంగా దుకాణాలు దక్కించు కునేందుకు వేణురెడ్డి పేరు అడ్డం పెట్టుకొని బెదిరింపులకు గురి చేస్తున్నాడని తెలిపారు.

పచ్చదన అభివృద్ధికి కృషి చేయండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని కేసాపురం గ్రామాన్ని పచ్చదన అభివృద్ధికి కృషి చేయాలని మానవ హక్కుల సంఘం నాయకుడు భాస్కర్ నాయుడు, ఎంపీడీవో బారన్ సాబ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ గ్రామంలో పచ్చని చెట్లని నరకనీయకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ గ్రామ సమీపంలో పలుచోట్ల మొక్కలను నాటి పచ్చదన అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సీజన్లో వచ్చే పళ్ళ మొక్కలని ఔషధ మొక్కలను వివిధ రకాల చెట్లను నాటించి వాటి సంరక్షణ ఫారెస్ట్ ఉద్యానవన వ్యవసాయ శాఖ అధికారులు ఇందుకు కృషి చేయాలన్నారు.

మార్గదర్శకాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-పెనుకొండ: సూక్ష్మనీటి పారుదలశాఖలో పరిధిలో వివిధ కంపెనీల్లో విధులు నిర్వహిస్తున్న డీసీవోలు, డీలర్లు, ఎఫ్సీవోలు ప్రభుత్వ మార్గదర్శకాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు చేపడతామని ఉద్యానశాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక ఉద్యానశాఖ కార్యాలయంలో సూక్ష్మనీటిపారు దలశాఖ జిల్లా అధికారి సుదర్శన్ ఆధ్వర్యం లో వివిధ కంపెనీల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఏపీసూక్ష్మ నీటిపారుదల శాఖకు సంబంధించిన మార్గదర్శకాల ప్రకారం ఎలాంటి అవకతవ కలు లేకుండా క్షేత్రస్థాయిలో పరికరాల పంపిణీ,అమర్చాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే



విశాలాంధ్ర-గుడిబండ: సిసిగిరి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడు యంజరేగౌడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాధమ్మ, మండల పరిపాలన అధికారి నారాయణప్ప,జడ్పిటిసి భూతరాజు, ఈఓఆర్డీ నాగరాజునా యక్,సింగల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల సచివాల యాల కన్వీనర్ శివకుమార్, ఎంపీటీసీలు రామచంద్రప్ప, ఎస్సీ సెల్ రమేష్, బీసీసెల్ అధ్యక్షుడు పాండు, ఎస్టీసెల్ అధ్యక్షుడు గిరిధర్‌నాయక్, గ్రామసచివా లయ కన్వీనర్ నాగప్ప, వాలంటీర్లు, గృహ సారథులు, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుల మృతి కి ఘన నివాళి



విశాలాంధ్ర - అగళి : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యులు మాజీ ఎంపీపీ అగళి మండలం మధూడి దొడ్డజోగప్ప మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని నియోజకవర్గ పరిశీలకులు పార్థసారథి రెడ్డి మాజీ సర్పంచ్ చంద్రప్ప లు పేర్కొన్నారు.పార్టీ ఆవిర్భావం నుంచి వారు పార్టీకి అందించిన సేవలు మరువలే నివని వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే మెలవాయి పంచాయతీ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, కోతులగుట్ట గ్రామానికి చెందిన నారాయణప్ప మరణ వార్త తెలుసుకొని వారి భౌతిక గాయానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప, మడకశిర పట్టణ అధ్యక్షుడు మనోహర్, జడ్పీటీసీ ఉమేష్, మడకశిర మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, రోళ్ల మండల కన్వీనర్ దాసి రెడ్డి , సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, జనరల్ సెక్రెటరీ ఈరన్న, టిడిపి నాయకుడు సుబ్బారెడ్డి, రొల్ల కొండ రామకృష్ణ, భరత్, మడకశిర టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వైజాగ్ రమేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పదిలో మెరుగైన ఫలితాలు సాధించాలి

కెనరా బ్యాంక్ మేనేజర్ మణికుమార్ రెడ్డి

విశాలాంధ్ర-గుడిబండ: పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు బాగా కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని మందలపల్లి కెనరా బ్యాంక్ మేనేజర్ మణికుమార్ రెడ్డి, ఈనాడు విలేఖరి షబ్బీర్ లు పేర్కొన్నారు. మండల పరిధిలోని మద్దనకుంట పాఠశాలలో 16 మంది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ. 6,000లు విలువచేసే మోడల్ టెస్ట్ పేపర్లను మద్దనకుంట గ్రామానికి చెందిన పాత్రికేయులు ఈనాడు విలేఖరి షబ్బీర్ విరాళాలు ఇచ్చారు. ఈ మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందలపల్లి కెనరా బ్యాంక్ మేనేజర్ మణికుమార్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షబ్బీర్ ఒక పాత్రికేయుడిగా ఉంటూ సమాజ సేవ కోసం పనిచేస్తూ సమాజాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని గ్రామస్తులు ఆయనను కొనియాడారు. ఇతరులు కూడా ఆయన ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మద్దనకుంట పాఠశాలకు,ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ ఈనాడు విలేఖరి షబ్బీర్ మద్దనకుంట పాఠశాల విద్యార్థుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ప్రతి ఏటా మద్దనకుంట పాఠశాలకు. విద్యార్థులకు షబ్బీర్ ఆధ్వర్యంలో యూనిఫామ్ దుస్తులు. ప్లేట్లు,గ్లాసులు, తదితర వాటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఈనాడు విలేఖరి షబ్బీర్, కెనరా బ్యాంక్ మేనేజర్ మణికుమార్ రెడ్డిని గ్రామస్తులు శాలువా కప్పి పూలమాల లతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, మరియు మద్దనకుంట గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్నే ఎందుకు కావాలి

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని కిరీకెర పంచాయితీ వన్ సచివాలయంనందు ఆంధ్రప్రదేశ్ల లో జగనన్న ఎందుకు రావాలి కార్యక్రమం కిరీకెరా పంచాయితీ సర్పంచ్ భాగ్యమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. జగనన్న సంక్షేమ పథకాల గురించి సర్పంచ్ భాగ్యమూర్తి తెలిపారు. తదనంతరం వైయస్సార్ సిపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాము, మండల నాయకుడు గిరీష్, ఎంపీటీసీ ఎస్. కవిత, ఎంపీడీవో. నరేంద్ర కుమార్, ఈఓఆర్డి. నటరాజ్, పంచాయతీ సెక్రెటరీ ఇబ్రహీం, కో ఆప్షన్ మెంబర్ చాంద్ భాషా, వార్డ్ కన్వీనర్ రవి, వార్డ్ మెంబర్లు సుబ్బు, ఎస్. హెచ్. మంజునాథ్, ప్రమీలమ్మ, మమత, రామంజి, నాగరాజు, గంగరత్నమ్మతో పాటు సచివాల సిబ్బంది, డ్వాక్రా మహిళలు, వైయస్సార్సీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

హరేసముద్రం లో కాంగ్రెస్ ముందడుగు

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర మండలంలోని హరేసముద్రం పంచాయితీ లో గల ఒంటిపాళ్యం, క్యాంపురం, ఉపర్లపల్లి, భక్తరపల్లి, హరే సముద్రం, దొడ్డేపల్లి, గొల్లపల్లి, కోడంపల్లి, దొమ్మరహట్టి, గ్రామాలలో ప్రజా ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ముందడుగు కార్యక్రమం శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రమంలో దొడ్డేపల్లి గొల్లపల్లి కొండపల్లి గ్రామల ప్రజలు మాజీ ఎమ్మెల్యే తో మాట్లాడుతూ మా గ్రామానికి రోడ్డు సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో బస్సులు తిరగకపోవ డంతో పెళ్లిచూపులకు రావాలంటే ఎవరు ముందుకు రావడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే రఘువీరారెడ్డి అన్ని గ్రామాల లో పర్యటించి ప్రతి ఒక్క సమస్యను గుర్తించుకొని కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన వెంటనే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా సాధించి నియోజకవర్గంలో ఉండే సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తారని తెలిపారు. మీరు తెలిపిన విషయాన్ని నేను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యకు పరిష్కారం చూసే మార్గాన్ని అన్వేషిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంజునాథ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గంగలవాయి ప్రభాకర్ రెడ్డి,కరియన్న, దొడ్డయ్య,మూర్తి,రంగనాథ్, బీరప్ప, గోవిందప్ప, నారాయణప్ప, ఈరే గౌడ్, పి.దొడ్డయ్య, కోడిపల్లి, మోహన్, పత్తికుంట రంగధామప్ప కరికెర ఎన్ రంగనాథ్,కె.కె తిప్పేస్వామి, రామలింగప్ప నాగభూషణ్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధి కోగిర సచివాలయంలో శుక్రవారం మాజీ మంత్రివర్యులు పెనుగొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకర్ నారాయణ సంక్షేమ పథకాల జాబితా బోర్డును సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైకాపా జెండాను ఆవిష్కరించారు. ఇదే సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి సచివా లయ సిబ్బంది వాలంటీర్లు గృహసారతులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు సంక్షేమ పథకాల మేనిఫెస్టో హామీలు రాష్ట్ర అభివృద్ధి గణాంకాలతో కూడిన కరపత్రాలను జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రజలకు చేసిన మంచిని వివరించడంతోపాటు గతప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపరచక ప్రజలను ఎలా మోసం చేసిందో వివరించిన ఎమ్మెల్యే, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, జెసియస్ కన్వీనర్లు, సర్పంచులు, వాలంటీర్లు, గృహసారతులు పాల్గొన్నారు.